ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గురువారం చీలేపల్లి, కొరివిపల్లి, జూలకాల్వ, పి.జలాలపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సీఎం జగనన్న అనేక పథకాలు అందిస్తున్నారన్నారు. కుల, మత, పార్టీల కతీతంగా అర్హత ఉన్న వారందరికీ న్యాయం జరుగుతోందన్నారు. ప్రతిపక్ష పార్టీలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రాజామోహన్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ నరసింహులు, నాయకులు చెన్నకేశవులు, మిద్దె కుళ్లాయప్ప, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉప్పర మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ రామచంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ రమణ, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలా కుమారి పాల్గొన్నారు.


పి.జలాలపురంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి


21వ వార్డులో సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

సంక్షేమ పాలనతో సరికొత్త అధ్యాయం

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ సరికొత్త అధ్యాయానికి సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నాంది పలికారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 21వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అర్హత ఉన్నా సాంకేతిక కారణాలు, చిన్న చిన్న తప్పిదాల వల్ల పథకాలు అందని వారి వివరాలను వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా నమోదు చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా ప్రజలకు పారదర్శకంగా పాలన అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. పైప్‌లైన్ కోసం త్రవ్విన గుంతను పూడ్చాలని, విద్యుత్ స్తంభాలను వేయించాలని ప్రజలు కోరగా వెంటనే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో 21వ వార్డు పార్టీ ఇన్‌ఛార్జ్ సంపత్ ఆచారీ, ముఖ్యనాయకుడు గఫార్‌ఖాన్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ ఛైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, కమిషనర్ మల్లికార్జున, 21వ వార్డు నాయకులు నాగరాజు, ప్రదీప్ ఆచారి, మాజీ కౌన్సిలర్ పోలేపల్లి మధు, రంజిత్, మున్సిపల్ మాజీ ఛైర్మన్లు రామలింగప్ప, రామాంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, కౌన్సిలర్లు భాస్కర్, లింగన్న, సుమోబాష, సుధాకర్, చాంద్‌బాష, కోఆప్షన్‌సభ్యులు ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, కోదండరామస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ వై.శరణబసిరెడ్డి, సభ్యుడు మల్లికార్జున శాస్త్రి, వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు అహ్మద్‌బాషా, వార్డు ఇన్‌చార్జ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న అర్బన్ సీఐ హమీద్‌ఖాన్

తాడిపత్రి అర్బన్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ సూచించారు. గురువారం స్థానిక వాణి జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఈవ్‌టీజింగ్, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గంజాయి, ఖైనీ, గుట్కా, సారా వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిస్తే తల్లిదండ్రులకు సమాచారం అందించాలని అధ్యాపకులకు సూచించారు. బాలికలు వేధించే వారిపై డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

11 నుంచి సామాజిక తనిఖీలు

యల్లనూరు: మండలంలో ఈనెల 11 నుంచి సామాజి తనిఖీ ప్రారంభం కానున్నట్లు ఎంపీడీఓ వీరరాజు గురువారం తెలిపారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకూ మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీ బృందం తనిఖీలు చేపడతుందన్నారు.

ప్రమాదకరంగా హెచ్చెల్సీ వంతెన


వంతెనపై వర్షపునీరు నిలిచిన దృశ్యం

పుట్లూరు: మండలంలోని పుట్లూరు–కోమటికుంట్ల ప్రధాన రహదారిపై బాలాపురం బస్‌షెల్టర్ వద్ద హెచ్చెల్సీపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనపై గుంతలు పడటం వల్ల వర్షపు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వాహదారులు కోరుతున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: అయ్యావారుపల్లి మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ యువ నేత మంజునాథ్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేశారు. దామోదర్‌రెడ్డి కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేసింది. గురువారం మంజునాథ్‌రెడ్డి అయ్యావారుపల్లికి వెళ్లి మాజీ సర్పంచ్‌కు చెక్కు అందజేశారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎస్వీఆర్ మోహన్, నాయకులు సుంకిరెడ్డి, జెడ్పీటీసీ కదిరప్ప, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, శివరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరోత్తమరెడ్డి, తిప్పారెడ్డి ఉన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

గుత్తి: పట్టణంలోని గుత్తి ఆర్‌ఎస్ రోడ్డులో శ్రీ సాయి డిగ్రీ కాలేజీ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు..జొన్నగిరికి చెందిన రామన్న గుత్తికి పని మీద బైక్‌పై వచ్చి పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. అయితే రోడ్డుకు అడ్డంగా పంది రావడంతో అదుపు తప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

12 నుంచి స్కూల్ గేమ్స్


మాట్లాడుతున్న ఎంఈఓ చంద్రనాయక్

గార్లదిన్నె: స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఈనెల 12,13 తేదీల్లో స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చంద్రనాయక్ పేర్కొన్నారు. 2023–24 స్కూల్ గేమ్స్ నిర్వహణపై పీడీ, పీఈటీలతో గురువారం ఎంఈఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అండర్–14, అండర్–17 బాలురు, బాలికలకు స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్‌లో పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అండర్–14 విభాగంలో పాల్గొనే విద్యార్థులు 2010 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలన్నారు. అండర్ –17 విభాగంలో పాల్గొనే విద్యార్థులు 2007 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలన్నారు. వివరాలకు మండల కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి సెల్ నంబర్ 8523014164లో సంప్రదించాలన్నారు. పీడీలు శ్రీనివాసరెడ్డి, లింగమయ్య, వెంకటేశ్వర్లు, రామ్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పెద్దపప్పూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం కుమ్మెత గ్రామంలో ఆయన ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. కులమత, రాజకీయ భేదాలు లేకుండా ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్ల వద్దే పథకాలు అందిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య), ఎంపీటీసీ నాగవేణి, మండల యూత్ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వరదాయపల్లి శివారెడ్డి, చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, సచివాలయాల కన్వీనర్ పెద్దిరెడ్డి, స్థానిక నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, నారాయణరెడ్డి, నాగలింగేశ్వర్‌రెడ్డి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

గార్లదిన్నె: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి పేర్కొన్నారు. గురువారం ముంటిమడుగు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజేస్తోందన్నారు. గర్భిణులు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పామిడి: వంకరాజుకాలువ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టిక మాసోత్సవం నిర్వహించారు, ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మి పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీరాములురెడ్డి, గ్రేసి లలిత, అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పౌష్టికాహార మాసోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

శింగనమల: మండలంలోని సోదనపల్లిలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం

తాడిపత్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతోందని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన బ్రాహ్మణపల్లిలో ఇంటింటికీ తిరిగి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ప్రజలు తెలిపిన సమస్యలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ మంచి జరగాలన్న ధ్యేయంతో పని చేస్తున్నారన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని మరో మారు గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. గ్రామంలో పర్యటిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఈఓఆర్డీ జిలాన్‌బాషా, గంగాదేవిపల్లి సర్పంచ్ హనుమంతరెడ్డి, యర్రగుంటపల్లి ఎంపీటీసీ కిశోర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, పాపిరెడ్డి, శ్యాం సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి

కిచెన్ గార్డెన్ కిట్లు సద్వినియోగం చేసుకోవాలి


మహిళా రైతులకు కిచెన్ గార్డెన్ కిట్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా అందజేస్తున్న కిచెన్ గార్డెన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని 77 మంది ఎస్సీరైతులకు కిచెన్ గార్డెన్ కిట్లు పంపిణీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టీ.సారయ్య, ఈఓ శంకరయ్య, ఏవో సాల్మోన్ రాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎస్సీ నాయకుడు బావన్న, యుగంధర్‌రెడ్డి, మల్లికార్జున శాస్త్రి, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, ఎస్సీ నాయకులు సుధాకర్, రామాంజనేయులు, గుండాల గోపాల్, ఎంపీటీసీ పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ఎల్ఐసీ కీలకం

గుంతకల్లు: దేశాభివృద్ధిలో భారతీయ జీవిత బీమా సంస్థ ప్రాత కీలకమని గుంతకల్లు ఆర్టీసీ డీఎం సూర్య నారయణ పేర్కొన్నారు. జీవిత బీమా వారోత్సవాల ముగింపు కార్యక్రమం స్థానిక ఎల్ఐసీ కార్యాయలంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించి విజేతలకు బహుతులు అందజేశారు. ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ మోహన్‌నాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ వీరేష్, అభివృద్ధి అధికారి డీ.తారకేష్, పాలనాధికారి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు


గుత్తి రూరల్: కొత్తపేట వద్ద కృష్ణాష్టమి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే వైవీఆర్


పెద్దవడుగూరు: వేడుకల్లో పాల్గొన్న పైలానర్సింహయ్య


యాడికి: వేములపాడు కొట్టాలపల్లెలో ఉట్టి కొట్టే పోటీల్లో పాల్గొన్న యవకులు

గుత్తి రూరల్: కొత్తపేట, టి.కొత్తపల్లి, ఎంగిలిబండ, బసినేపల్లి, బేతాపల్లి, ధర్మాపురం, గొందిపల్లి, తొండపాడు, ఇసురాళ్లపల్లి, గాజులపల్లి, జక్కలచెరువు గ్రామాల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తపేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, మునిసిపల్ ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరశింహయ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుద్దల తిరుపాలమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాధ, కృష్ణల వేషధారణలతో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రీ కృష్ణ చిత్రపటాన్ని మందిరం నుంచి గుత్తిలో ఊరేగించారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు రాముయాదవ్, సర్పంచ్ గురుమస్తాన్, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ సునిలా యాదవ్, నాయకులు సుధాకర్, సురేష్, వెంకట్రాముడు, గురుప్రసాద్ యాదవ్, మల్లయ్యయాదవ్, జీవు రమణ, రంగస్వామి, నరశింహులు, ఎన్‌సీ.రంగయ్య, కౌన్సిలర్లు నజీర్, రమణ, నరేష్ పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: అయ్యావారుపల్లిలో ప్రభోదసేవాసమితి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకృష్ణుడి ప్రతిమను వేదికపై కొలువదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి ప్రతిమను పల్లకీపై కొలువుదీర్చి గ్రామంలో ఊరేగించారు. వైఎస్సార్‌సీపీ యువనేత మంజునాథ్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎస్వీఆర్ మోహన్, జెడ్పీటీసీ కదిరప్ప, నాయకులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండల కేంద్రంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారి ఉత్సవమూర్తిని గ్రామపురవీధుల్లో ఊరేగించారు. స్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన దాదాపు 3 వేల మందికి నిర్వాహకులు తీర్థప్రసాదాలతోపాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

తాడిపత్రి అర్బన్: గొల్లపాలెంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను విశేషంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. యాదవ సోదరులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా యాదవ సంఘం నాయకులు యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిని సత్కరించారు.

పెద్దవడుగూరు: చిట్టూరు, పెద్దవడుగూరులో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను యాదవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పెద్దవడుగూరు లోని గంగమ్మతల్లి ఆలయ ఆవరణంలో నిర్వహించిన వేడుకలకు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎడ్లబండిపై స్వామి చిత్రపటాన్ని ఊరేగించారు.

యాడికి: మండల కేంద్రంలో గంగమ్మ గుడి ఆవరణలో వెలసిన శ్రీకృష్ణుడికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు నాగరాజు, రామోహన్, యాదవ కులస్తులు ప్రత్యేక పూజలు చేసి నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

వేములపాడు కొట్టాలపల్లెలోని శ్రీకృష్ణాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి, ప్రసాద్, సాంబశివుడు పైలా నరసింహయ్యను శాలువాలతో సత్కరించారు. గ్రామంలో నిర్వహించిన ఉట్టి కొట్టే పోటీలు ఆకట్టుకున్నాయి.

మహిళకు తీవ్ర గాయాలు

గుత్తి రూరల్: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం ఎర్రగుడి శివారులో బైక్ పై నుంచి జారి పడి ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఎర్రగుడి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అలియాస్ రత్నమ్మ తన భర్తతో కలసి బుధవారం అర్ధరాత్రి గ్రామానికి వెళ్తుండగా గ్రామ శివారులో బైక్ నుంచి జారి పడి తీవ్రంగా గాయపడింది. ఆమెను వెంటనే గుత్తి ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ పైనుంచి పడి..

గుత్తి రూరల్: లచ్చానుపల్లి శివారులో బైక్‌పై నుంచి పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. లచ్చానుపల్లి గ్రామానికి చెందిన అభిమన్యు గుంతకల్లు మండలం కొంగనపల్లిలో పని ముగించుకుని స్వగ్రామానికి బుధవారం అర్ధరాత్రి బైక్‌పై బయలుదేరాడు. గ్రామ శివారులో మలుపు వద్ద బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం ఎర్రగుడికి చెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన అశోక్ కొన్ని నెలలుగా కుటుంబసమస్యలతో బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపం చెందిన బుధవారం అర్ధరాత్రి ఇంటి ఆవరణలో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అశోక్‌ను గమనించిన కుటుంబసభ్యులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన కర్నూలుకు తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

భార్యపై భర్త దాడి

గుత్తి: బయటకు వెళ్లి ఇంటి కొచ్చిన భర్తను ఎక్కడికెళ్లావని ప్రశ్నించినందుకు భార్యపై భర్త దాడి చేసి కొట్టిన ఘటన గుత్తిలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని కర్నూలు రోడ్డులో నివాసముండే నరసింహులు, సులోచన భార్య భర్తలు. గురువారం ఉదయం నరసింహులు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. చాలా సేపటి తర్వాత తిరిగి నరసింహులు ఇంటికి తిరిగొచ్చాడు. అయితే భార్య సులోచన నరసింహులను ఇంత సేపు ఎక్కడికి వెళ్లావని ప్రశ్నించింది. నన్నే ప్రశ్నిస్తావా? అంటూ నరసింహులు కోపంతో ఊగిపోయి సులోచనపై దాడి చేసి ఇష్టానుసారం కొట్టాడు. సులోచన వెంటనే పోలీసు స్టేషన్‌కు వెళ్లి తన భర్తపై ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వివాహిత అదృశ్యం


లక్ష్మి(ఫైల్)

బుక్కరాయసముద్రం: భద్రంపల్లిలో ఓ మహిళ అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన చిట్రా మల్లికార్జున భార్య లక్ష్మి(25)కి మానసిక స్థితి సరిగా లేదు. ఈక్రమంలో ఈనెల 5న రాత్రి 10 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు తెలిసిన చోటల్లా వెతికినా ప్రయోజనం లేకపోయింది. గురువారం మల్లికార్జున పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు సీఐ 9440796816, ఎస్ఐ–9392918291 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

ఎస్సీ వర్గీకరణపై రౌండ్ టేబుల్ సమావేశం

తాడిపత్రి అర్బన్: ఎస్సీ వర్గీకరణకు మద్దతు కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో అన్ని పార్టీల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు పెద్దిరాజు, ఆదినారాయణ మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22 వరకు జరుగబోయే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్దుల్ రహీం, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆంజనేయులు, కాంగ్రెస్ నేత నజీర్, జనసేన కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించండి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని రామిరెడ్డి కాలనీలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయించి నీటి సమస్య తీర్చాలని మున్సిపల్ ఈఈ గురప్ప యాదవ్‌ను సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు కోరారు. గురువారం ఎంఈని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్, నాయకులు శ్రీరాములు, రామాంజినేయులు, సత్తార్, బాష, నారాయణ తదితరులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

సంక్షిప్త సమాచారం

ఊబిచెర్లలో పశువైద్య శిబిరం

గుత్తి రూరల్: ఊబిచెర్ల గ్రామంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో పశువైద్యుడు ప్రదీప్ కుమార్ 80 పశువులకు చికిత్స చేశారు. పశు సంతతి పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. పాల ఉత్పత్తి పెంపునకు తాసుకోవాల్సి జాగ్రత్తలనుఏ తెలియజేశారు. కార్యక్రమంలో ఏహెచ్ఏలు పవన్, బాలాజీ, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రకాష్, గిరిబాబులు పాల్గొన్నారు.

కోనేరు రంగారావు సిఫార్సులు అమలు చేయాలి

తాడిపత్రి అర్బన్: కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 10,11 తేదీల్లో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం మహాసభా ప్రాంగణాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. భూమి లేని ప్రతి వ్యవసాయ కూలీ కుటుంబానికి మూడెకరాల సాగు భూమి, మూడు సెంట్ల నివేశ స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు పెద్దయ్య, నాగరంగయ్య పాల్గొన్నారు.

మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

యాడికి: స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. యాడికి, రాయలచెరువు, నగరూరు, కోనుప్పలపాడు, నిట్టూరు, మోడల్ స్కూల్ విద్యార్థులకు అండర్–14, అండర్ –17 బాలుర విభాగాల్లో షటిల్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాండ్మింటన్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్, త్రోబాల్, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహించారు. శుక్రవారం బాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయమ్మ, పీఈటీలు ఓబుళమ్మ, లోకేశ్వరి తెలిపారు.

పట్టు పెంపకం లాభదాయకం

శింగనమల: పట్టు పెంపకం రైతులకు లాభదాయకంగా ఉంటుందని జిల్లా పట్టు పరిశ్రమ అధికారి ఆంజనేయులు తెలిపారు. గురువారం సలకంచెరువు గ్రామంలో పట్టు బడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పట్టు పరిశ్రమకు ప్రభుత్వం అందించే రాయితీలను తెలియజేశారు.

నేడు మండల స్థాయి 'స్పందన'

బుక్కరాయసముద్రం: ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రమాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ గౌతమి, డీఆర్ఓ శ్రీనివాసులు, ఆర్డీఓ మధుసూదన్ తోపాటు జిల్లా స్థాయి అధికారులందరూ హాజరవుతారని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులందరూ హాజరు కావాలని కోరారు.